క్లుప్తంగా

కార్యకర్తలకు అండగా 'బీఆర్ఎస్'



బీమా చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

బోనకల్: బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వం అండగా ఉంటుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. మండలంలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన షేక్ నాగుల్‌మీరా ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. ఆయనకు పార్టీ సభ్యత్వం ఉండడంతో వారికి పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును సోమవారం జెడ్పీచైర్మన్ షేక్ సహీనాకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు సీఎం కేసీఆర్ అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బందం శ్రీను, పారా ప్రసాద్, బందం నాగేశ్వరరావు, చుక్కారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి వసూలు చేయం..

కొణిజర్ల: తమకు రావలసిన స్త్రీనిధి ఇన్సెంటివ్ గత ఏడాది కాలంగా విడుదల చేయని కారణంగా తాము ఇకపై శ్రీనిధి డబ్బులు వసూలు, ట్రాన్స్‌ఫర్ వంటి పనులు నిలిపివేయనున్నట్లు గ్రామ దీపికల సంక్షేమ సంఘం నాయకులు సోమవారం కొణిజర్లలో శ్రీనిధి ఆర్ఎంకు వినతి పత్రం అందించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు పనులు చేయబోమన్నారు. కార్యక్రమంలో కొణిజర్ల ఆదర్శ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాణిక్యమ్మ, కార్యదర్శి సునీత, శివరాణి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీరామ్‌శర్మకు అవార్డు



అవార్డు అందుకుంటున్న శ్రీరామ్‌శర్మ

సత్తుపల్లి: జోతిష్య శాస్త్రంలో అందిస్తున్న సేవలకు గాను సత్తుపల్లికి చెందిన కేవీడీఎన్ శ్రీరామ్‌శర్మకు సోమవారం హైదరాబాద్‌లో భారతీయ కళావైభవం, ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'భారత్ ఐకాన్'అవార్డును ప్రధానం చేశారు. పట్టణంలోని శ్రీకృష్ణాటాకీస్ యజమాని చంద్రకళాధర్‌రావు మనువడు ఈ అవార్డును పొందటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ అధినేత రంజిత్, సినీనటులు వెంకటవీరయ్య, శ్రీనివాస్, విశ్వంత్, చంద్రమహేష్, దాసరి చంటి పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి

చింతకాని: మండలంలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మండల ప్రత్యేకాధికారి కొండపల్లి శ్రీరామ్ సోమవారం పరిశీలించారు. పంట నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని కోరారు. వ్యవసాయ విస్తర్ణాధికారులు నిర్వహిస్తున్న పంట నష్ట సర్వేను పర్యవేక్షించి వారికి తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు నాగమణి, కొండలరావు, చినమండవ ఎంపీటీసీ యాకోబు, నాగులవంచ క్లస్టర్ ప్రత్యేక వ్యవసాయ అధికారి అరుణకుమారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తర్ణాధికారి హరికృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు జయశ్రీ, రాజేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం పెద్దపాక లగూడెం గ్రామానికి చెందిన పఠాన్ మధార్‌సా, వినన్నపేట మండలం బొర్రంపాలెంకు చెందిన అతని మేనల్లుడు ఎస్కే ఇమ్రాన్‌తో కలిసి ద్విచక్రవాహనంపై అన్నపురెడ్డిపల్లి నుంచి రేగళ్లపాడు మీదుగా సత్తుపల్లివైపు వస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు రేగళ్లపాడు అటవీ ప్రాంతంలో రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

వాటర్ ట్యాంకులు ఏర్పాటు

పెనుబల్లి: మండలంలోని అడవిమల్లేలలో ఎస్ఎస్ ఎడ్యూకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ట్యాంకులను సోమవారం సొసైటీ చైర్మన్ మహ్మద్ రఫీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి

ఏన్కూరు: మండలంలో చత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నల్లమోతుల రమేష్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారాయణ, బిక్షం, వెంకన్న, వీరభద్రం, రాము, నాగరాజు పాల్గొన్నారు.

పూర్తయ్యేనా..?



చింతకానిలో నిరుపయోగంగా ఉన్న స్త్రీ శక్తి నూతన భవనం

నిరుపయోగంగా స్త్రీ శక్తి భవనం

- అసంపూర్తిగా భవన నిర్మాణ పనులు
- బీసీ వసతి గృహంలో ఐకేపీ కార్యాలయం
- ఇబ్బందుల్లో డ్వాక్రా సభ్యులు

చింతకాని: మండల కేంద్రంలో లక్షలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన స్త్రీ శక్తి భవనం నిరుపయోగంగా మారింది. డ్వాక్రా సంఘాల సభ్యుల అవసరాలకు నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణ పనులు నిధులు కొరతతో నిలిచిపోయి ఎప్పుడు పూర్తవుతుందో కూడా తెలియని పరిస్థితి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి స్త్రీ శక్తి భవన నిర్మాణానికి సుమారు 11 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రూ.25 లక్షల వ్యయంతో స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. నిధులు సరిపోకపోవడంతో మరళ రూ.7లక్షలు నిధులు మంజూరు చేశారు. మొత్తం రూ.32 లక్షలు నిధులు మంజూరు చేశారు. నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సకాలంలో పనులు పూర్తిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిధులు సరిపడక పనులను నిలిపివేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఈ భవనం ప్రారంభం కాకముందే శిథిలావస్థకు చేరుకుందన్నారు. అధికారులు పట్టింపులేకనే భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయిందని మండల సమాఖ్య సభ్యులు ఆరోపిస్తున్నారు.

బీసీ వసతి గృహంలో కార్యాలయం..

చింతకానిలో ఇందిరా క్రాంతి పథం కార్యాలయం ప్రస్తుతం మండల కేంద్రంలో ఉన్నటువంటి బీసీ వసతి గృహంలో కొనసాగుతుంది. మండల వ్యాప్తంగా 1,280 గ్రూపుల్లో మొత్తం 12,850 వేలకు పైగా సంఘ సభ్యులున్నారు. ఈ వసతి గృహం గ్రామ చివరన ఉందని, అంతేకాకుండా కార్యాలయానికి సంబంధించిన బీరువాలు, కంప్యూటర్లు, ఇతర సామగ్రిని ఉండడతో కార్యాలయంలో నిర్వహించే సదస్సులకు ఇబ్బందికరంగా ఉందని డ్వాక్రా సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపీ కార్యాలయం మంజూరైన ఇబ్బందులు తప్పడం లేదని ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నారు.

నిర్మాణ పనులు పూర్తి చేయాలి..



నిరుపయోగంగా ఉన్నటువంటి స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి. స్త్రీ శక్తి భవనం మంజూరైనప్పటికి ఇబ్బందులు తప్పటం లేదు. భవన నిర్మాణ పనులను పూర్తి చేసి సమాఖ్య సభ్యుల ఇబ్బందులను తొలగించాలి. భవన నిర్మాణ పనులు పూర్తి కాకపోవటంతో బీసీ వసతి గృహంలో ఐకేపీ కార్యాలయాన్ని నిర్వహించటం ఇబ్బందిగా ఉంది.

– అరికొట్ల సుజాత, శ్రీ చెన్నకేశవ మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు, చింతకాని

పనులు ప్రారంభిస్తాం..



మిగిలిపోయిన స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులకు గ్రామసర్పంచ్ తీర్మానం ఇస్తే వెంటనే పనులను ప్రారంభిస్తాం. స్త్రీ శక్తి భవన నిర్మాణ పనుల కోసం అదనంగా జెడ్పీ నిధులు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. స్త్రీ శక్తి భవన నిర్మాణానికి మంజూరైన రూ.32 లక్షల నిధులతో పనులను చేపట్టడం జరిగింది. మంజూరైన నిధులతో నిర్మాణ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తాం.

– సీహెచ్.రాంబాబు, మండల ఇన్‌చార్జ్ ఏఈ, చింతకాని

సందడిగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న వైరా ఎమ్మెల్యే రాములునాయక్



చింతకాని: మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్

చింతకాని/కారేపల్లి: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, జిల్లా ఇన్‌చార్జ్ శేరి సుభాష్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. సోమవారం చింతకాని మండలంలోని కొదుమూరు గ్రామంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జ్, జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు ఆధ్వర్యంలో, కారేపల్లి మండలం మాణిక్యారంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జ్‌లు మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. దళితబంధు యూనిట్లను వందశాతం గ్రౌండింగ్ చేసిన మండలంగా చింతకాని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి బీజేపీ కుట్రలు పన్నుతుందన్నారు. రాష్ట్ర పగ్గాల కోసం దొంగమార్గంలో రావడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటతప్పని మనిషి అని అన్నారు. త్వరలో ఈ ప్రాంతంలో పోడుభూములకు పట్టాలు రాబోతున్నాయన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమాలల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బొమ్మెర రామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుపతి కిషోర్, ఎంపీపీ పూర్ణయ్య, శకుంతల, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రావూరి శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రత్నాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చయ్య, నాయకులు మంకెన రమేష్, పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్య, రైతుబంధు జిల్లా కన్వీనర్ నలమల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, ఇస్లావత్ భన్సీలాల్, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సంత ఆలయ చైర్మన్ ఐలయ్య, గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన



సత్తుపల్లిటౌన్: అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ టి.సీతారాం, ట్రైనర్ డాక్టర్ రత్నకుమార్

ముదిగొండ: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఆర్ చేసే విధానాన్ని గురించి సోమవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ రాంబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు సీపీఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, వైద్యాధికారిణి అరుణజ్యోతి, సీహెచ్ఓ దుర్గామల్లేశ్వరీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రిలో సోమవారం ఆస్పత్రి స్టాఫ్‌నర్సులు, గంగారం పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి సీపీఆర్, ఏఈడీపై డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ టి.సీతారాం, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ డాక్టర్ రత్నకుమార్, ఆర్ఎంఓ డాక్టర్ ఎల్.భాస్కర్‌నాయక్, వైద్యులు శివకృష్ణ, ఎస్.కిరణ్‌కుమార్, అవినాష్, సూపర్‌వైజర్ నర్సింహారావు, ఎన్ఎస్ విజయలక్ష్మి, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 5న మైనార్టీ రుణాలకు ఎంపికలు

వైరా: మైనార్టీ సంక్షేమ రుణ మేళా లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 5న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రుమావత్ రమాదేవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత ధృవ పత్రాలతో 5న ఉదయం 9.30 గంటలకు మండలపరిషత్ కార్యాలయానికి హాజరు కావాలన్నారు.

అంకమ్మ తిరునాళ్లలో జలబిందెల ఊరేగింపు



జలబిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి శ్రీఅంకమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం భక్తులు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో జలబిందెలు మోసుకుంటూ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు అభిషేకాలు

ఏన్కూరు: మండలంలోని గంగుల నాచారంలో సోమవారం గ్రామదేవతలకు అభిషేకాలు చేశారు. తొలుత వేదపండితులో హోమగుండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బొడ్రాయి, ముత్యాలమ్మ, మైసమ్మ తదితర గ్రామదేవతలకు బోనాలు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

మధిర: పట్టణంలోని రాయపట్నం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్‌లో నివసిస్తున్న ఓ నిరుపేద కుటుంబానికి ప్రముఖ కళాకారుడు, హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య సాయం అందించారు. గుంటూరు జిల్లాకు చెందిన కొమరగిరి యాదగిరి, మరియమ్మ దంపతులు డప్పింగ్‌యార్డ్ పక్కనే ఓ చెట్టుకింద చిన్న గూడారం ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. చిత్తుకాగితాలు, ప్లాస్టిక్ డాబ్బాలను సేకరించి వాటిని అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నారు. విధి నిర్వహణకు అటుగా వెళ్లి వస్తున్న లంకా కొండయ్య వారి పరిస్థితిని చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు ద్వారా సేకరించిన దుస్తులను వారికి అందజేశారు. పండ్లతో పాటు నిత్యావసర వస్తువులు కూడా ఇచ్చి వారిని స్థానిక యాదవ బజారులో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి తరలించారు.

రాజీనామా

మధిర: మండలంలోని రొంపిమళ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు కారణంగా ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొల్ల మండల శ్రీనివాసరావు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం విలేకరులకు తెలిపారు. అనేక సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. అయితే ఇటీవల గ్రామంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలకు తనకు సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. తన సతీమణి ఉప సర్పంచ్‌గా పనిచేస్తున్నారని, ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న తనకు గుర్తింపు లేకపోవడంతో పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



కల్లూరు: అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీఓ రత్తమ్మ

సత్తుపల్లిటౌన్/కల్లూరు/ఎర్రుపాలెం: పోషకాహారం తీసుకోవటం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ ఎ.కొండమ్మ, ఏసీడీపీఓ రత్తమ్మ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ కవిత అన్నారు. సోమవారం పోషణ పక్షోత్సవాలలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో, కల్లూరులోని ఖాన్‌ఖాన్‌పేటలో అవగాహన కార్యక్రమాలన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. పౌష్టికాహారం, చిరుధాన్యాల వల్ల ఉపయోగాలు, కిశోర బాలికల రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఎర్రుపాలెంలోని రైతు వేదిక కార్యాలయంలో అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైద్యాధికారి వీరబాబు, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు పరిశీలించారు. వంటకాలను రుచి చూశారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు మల్లీశ్వరి, మహాలక్ష్మి, రమాదేవి, రజిని, శశి, షర్మిల, రమణ, భవాని, ఐకేపీ ఏపీఎం సుబ్బారావు, ఎంపీఓ కృష్ణ, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణ, నరేందర్, ఎంపీటీసీ దామాల జ్యోతి, షేక్ మస్తాన్ వలీ, వార్డు సభ్యులు దయాల కిషోర్‌దత్, అంగన్‌వాడీ టీచర్లు ఎస్కే జహీరాభేగం, ప్రసన్న లక్ష్మి, లిల్లీజోన్, రాణి, సర్పంచ్ మొగిలి అప్పారావు, ఐసీడీఎస్ సీడీపీఓ శారదా శాంతి, ఏసీడీపీఓ కృష్ణశ్రీ,, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

కొణిజర్ల: కేంద్రంలో మతోన్మాద బీజేపీ వ్యవహరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ అఖిల భారత ప్రజా సంఘాల పిలుపు మేరకు ఈ నెల 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, జిల్లా నాయకులు సుంకర సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పల్లిపాడు కోల్డు స్టోరేజ్ వద్ద వారు చల్లో పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటి, కృష్ణమూర్తి, నిజాం, నాగేశ్వరరావు, వాసు, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలి

పెనుబల్లి: పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. గత ఏడు నెలలుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న 24 మంది కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నామన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు శరత్, కాంట్రాక్ట్ కార్మికులు మహేందర్, పాపారావు, రమేష్, రామ్‌లీ, శిరీష, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

తల్లాడ: రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని మహిళా సంఘం మండల అధ్యక్షురాలు జి.పుల్లమ్మ తెలిపారు. సోమవారం మండలంలోని అన్నారుగూడెంలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రావేలు, కలమ్మ, సైదమ్మ, అక్కమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు గ్రామంలో రూ.5లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ మోహన్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారపు రాధిక, సెక్రటరీ మల్లారపు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు శీలం రామ్మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



వైరారూరల్: ఎంపీపీ వేల్పుల పావనికి కంటి పరీక్ష చేస్తున్న వైద్యాధికారి

చింతకాని/వైరారూరల్/ముదిగొండ: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివె వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, ఎంపీపీ వేల్పుల పావని, ఎంపీటీసీ దమ్మాలపాటి సరస్వతి తెలిపారు. సోమవారం చితంకాని మండల కేంద్రంలో, వైరాలోని పాలడుగు గ్రామంలో, ముదిగొండలోని ముత్తారంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాలను వారు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనతో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందిచారు. ఈ కార్యక్రమాలల్లో గ్రామసర్పంచ్ బండి సుభద్ర, తాళ్ల నాగయ్య, శీలం రమాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రత్నాకర్, జిల్లా సభ్యులు మంకెన రమేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ధర్మేందర్, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు, గరికపాటి కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



కరపత్రాలు అందజేస్తున్న సంభాని, నాయకులు

తల్లాడ: ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కొత్త వెంకటగిరి, బిల్లుపాడు, రామచంద్రాపురం, వెంకట్రామునితండా గ్రామాల్లో సోమవారం పర్యటించిన ఆయన పార్టీ జెండాలు ఆవిష్కరించడమే కాక ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టన్ను సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్‌తో పాటు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, కొండూరి కిరణ్, దగ్గుల నాగిరెడ్డి, ఎర్రి కృష్ణారావు, కటికి కిరణ్, రాఘవ, డి.ప్రకాశరావు, జమాల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు నీటి సౌకర్యం కల్పించాలి



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కల్లూరురూరల్: వేసవికాలంలో ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో నీటి సౌకర్యం కల్పించాలని ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులతో సమీక్షించారు. ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలందరికీ పనులు కల్పించడంతో పాటు పనులు చేసే వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రహదారుల వెంట కంపచెట్లు ఉంటే వెంటనే తొలగించాలని ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. అదే విధంగా సీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవికుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పనులు మొదలు పెట్టాలి



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: వైరా ప్రాజెక్ట్ ఆధునీకరణ రెండో దశ పెండింగ్ పనులకు నిధులు కేటాయింపు చేపట్టి తక్షణమే పనులు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వైరా సీపీఎం కార్యాలయంలో బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దాదాపు పుష్కర కాలం నుంచి వైరా రిజర్వాయర్ ఆధునీకరణ పనులు చేపడుతున్నారన్నారు. నాటి సీపీఎం మధిర ఎమ్మెల్యే కట్టా వెంకటనరసయ్య కృషితో రూ.50 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులే నేటికీ ఉన్నాయన్నారు. 2011 నుంచి పెండింగ్ పనులకు నిధులు కేటాయించక పోవడం వల్ల ఆయకట్టు చివరి భూములకు నీరు చేరడంలేదన్నారు. దీనిపై త్వరలో రైతు ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో 10 లక్షల మందితో చేపట్టే మహా ప్రదర్శనకు ప్రజలు భారీగా తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు తిరుమలరావు, వెంకటనారాయణ, నాగేశ్వరరావు, జానీమియా పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పాఠశాలల నుంచి ఆటోల్లో, ప్రత్యేక వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలివచ్చారు. తొలి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల సౌకర్యార్థం విద్యుత్, ఫర్నీచర్, తాగునీటితో పాటు వైద్య సదుపాయాలు కల్పించారు. పరీక్ష కేంద్రాలను ఆయా మండలాల ఎంఈఓలు పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్న బాల బాలికలు



మధిర: విద్యార్థిని ఆశీర్వదిస్తున్న రాగూర్ హైస్కూల్ డైరెక్టర్ జ్యోతిర్మయి



వైరాలో నంబర్లు చూసుకుంటున్న బాలికలు



సత్తుపల్లిరూరల్: తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు



ఏన్కూరులో..



ముదిగొండ: హాల్ టికెట్లను పరిశీలిస్తున్న ఇన్విజిలేటర్